# వాస్తవం

మార్నింగ్ ఎడిషన్

డెయిలీ.ఇన్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

గురువారం
09.10.2025


Srk Tv
ప్రతీ వార్త..మీ గుండెకు చేరే నిజం



SRKTV Telugu / SRKTV LIVE




2

# కావాల్సినంత డ్యామేజ్



- మంత్రుల మితిమీరిన మాటలు
- ప్రతిపక్షాలకు ఆయుధాలు
- కేసీఆర్ తోవలోనే కాంగ్రెస్ నేతలు
- మంత్రుల నడుమే కొట్లాటనా?
- చేయికి రోగం ముదరక ముందే అధిష్ఠానం వైద్యం చేసేనా?

**ఇటీవల** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ని ఉద్దేశించి మరో మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో రచ్చ చెలరేగింది. పొన్నం వ్యాఖ్యలను అడ్లూరి తీవ్రంగా ఖండించగా.. తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని పొన్నం చెప్పడం తెల్సిందే. ఈ వివాదం చిలికిచిలికి గాలి వానగా మారడంతో పార్టీ పెద్దలు రంగంలోకి దిగాల్సి వచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇద్దరి మధ్య వివాదానికి తెరదించారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై

# విచారణ నేటికి వాయిదా

మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ

- బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు
- ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదనలు
- గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?
- ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా?
- బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు? కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా?
- ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా ?
- తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు

వివరాలు ..10లో..



**బీసీ రిజర్వేషన్** బిల్లుపై హైకోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు.ఈ సంద ర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా?, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు?, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా?, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది.



# నవీన్ యాదవ్‌కే చేయి

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన అధిష్ఠానం

- ప్రతిష్ఠాత్మకంగా ఎన్నిక
- గెలిస్తే విమర్శలకు చెక్
- ఓడితే నలువైపులా విమర్శల దాడి
- సీఎం రేవంత్‌కు ఈ ఎన్నికలో గెలుపే ముఖ్యం
- సానుభూతా?సర్కార్ పనితీరా?
- జూబ్లీహిల్స్‌లో హోరాహోరీ

10

# నేడు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్

- ఉదయం 10.30 గంటలకు విడుదల చేయనున్న ఎస్ఈసీ
- తొలిదశలో 2, 963 ఎంపీటీసీ, 292 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు
- రెండు విడతల్లో పరిషత్ ఎలక్షన్స్
- మూడు విడతల్లో పంచాయతీలకు..



**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ నేడు(గురువారం) విడుదల కానున్నది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు స్టే విధించకపోవడంతో మార్గం సుగమమైంది. దీంతో గురువారం ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా, మండల పరిషత్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఈ మేరకు కసరత్తు పూర్తిచేసినట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడిం చారు. గత నెల 29న షెడ్యూల్‌ను ప్రకటించింది. కాగా మొదటి దశలో 2,963 ఎంపీటీసీ, 292 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల సంఘం నోటిఫికే షన్ జారీ చేస్తుంది. ఇందుకు అనుగు ణంగా 31 జిల్లాల కలెక్టర్లు అనుబంధ నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఆ వెంటనే రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారు.

# భారత్‌తో యుద్ధం

## పాక్ రక్షణ మంత్రి ప్రేలాపనలు



ఢిల్లీ: భారతదేశంతో యుద్ధం జరిగే అవకాశాలను కొట్టిపారేయలేమని, ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే తమకు అనుకూలంగా ఫలితాలు ఉంటాయని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించారు. అయితే ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తాను కోరుకోవడం లేదని చెప్పారు.పొరుగు దేశంతో ముప్పు పొంచివున్న మాట వాస్తవమని, ఒకవేళ యుద్ధం జరిగితే గతంలో కంటే మెరుగైన ఫలితాలు పాకిస్థాన్ సాధిస్తుందని ఆసిఫ్ విశ్వాసం వ్యక్తంచేశారు. పాకిస్థాన్‌లో ప్రజలంతా ఒకరితో ఒకరు వాదించుకున్నా, విభేదాలు ఉన్నా భారత్‌తో యుద్ధం వస్తే మాత్రం ఐక్యంగా ఉంటామని గొప్పలు చెప్పుకున్నారు. చరిత్రను పరిశీలిస్తే భారత్ ఎప్పుడూ ఒకే దేశంగా లేదని అన్నారు.కాగా, సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌ను భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఇటీవల హెచ్చరించారు. భారత్ పూర్తిగా సన్నద్ధంగా ఉందని, ఆపరేషన్ సింధూర్ సమయంలో మాదిరి ఈసారి ఉదాసీనత ప్రదర్శించబోమని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రపంచ పటంలో నిలబడాలంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాలని, లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచిపెట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఖవాజా పైవిధంగా స్పందించారు.


## అభివృద్ధి అంటే

# కూల్చివేతలేనా?

- గోదావరిఖనిలో మళ్లీ కూల్చివేతలు
- రోడ్డున పడ్డ చిరు వ్యాపారులు
- కాంగ్రెస్‌కు రామ'గండం'



11



# కావాల్సినంత డ్యామేజ్

- మంత్రుల మితిమీరిన మాటలు
- ప్రతిపక్షాలకు ఆయుధాలు
- కేసీఆర్ తోవలోనే కాంగ్రెస్ నేతలు
- మంత్రుల నడుమే కొట్లాటనా?
- చేయికి రోగం ముదరక ముందే అధిష్ఠానం వైద్యం చేసేనా?



**ఇటీవల** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ని ఉద్దేశించి మరో మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో రచ్చ చెలరేగింది. పొన్నం వ్యాఖ్యలను అడ్లూరి తీవ్రంగా ఖండించగా.. తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని పొన్నం చెప్పడం తెల్సిందే. ఈ వివాదం చిలికిచిలికి గాలి వానగా మారడంతో పార్టీ పెద్దలు రంగంలోకి దిగాల్సి వచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇద్దరి మధ్య వివాదానికి తెరదించారు బుధవారం ఉదయం టీపీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మంత్రులు పొన్నం, అడ్లూరి హాజరయ్యారు. ఇద్దరు మంత్రుల కలిసి సమన్వయంతో పనిచేయాలని మహేష్ గౌడ్ సూచించారు. చివరకు మంత్రి అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పడంతో వివాదం ముగిసింది.అయితే చేతులు కాలాకా ఆకులు పట్టుకున్నట్లుగా కావాల్సినంత డ్యామేజ్ అయ్యాక వివాదం ముగిసిందని చెప్పడం విచిత్రంగా ఉంది.ముందుగా మంత్రులు తాము మాట్లాడే భాష విషయంలో జాగ్రత్త తీసుకోవాలి.పైగా సహచర మంత్రి మీదనే దున్నపోతు గాడు అంటూ అభ్యంతరకర భాష మాట్లాడటం సరికాదు.దళిత మంత్రే కాదు..సామాన్యుల విషయంలో కూడా పొన్నం ప్రభాకర్ మాట్లాడిన భాష పూర్తిగా ఖండించాల్సిందే.వాస్తవానికి రేవంత్ రెడ్డి సర్కార్‌లో కొలువుదీరిన కొందరు మంత్రుల తీరుతో ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు రాకపోగా...కావాల్సినంత అపప్రథ వస్తోందన్నది ముమ్మాటికీ నిజం.గతంలో మంత్రి కొండా సురేఖ సినీహీరో నాగార్జున కుటుంబం విషయంలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో ప్రభుత్వ పరువు కోర్టు మెట్లెక్కాల్సి వచ్చింది.అలాగే కొండా సురేఖ భర్త కొండా మురళి వ్యవహార శైలితో వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ వర్గపోరు కుల్లిపోయి పూర్తిగా పనికిరాకుండా పోయింది.వచ్చే ఎన్నికల నాటికి మంత్రి కొండా దంపతుల నోటి దురుసుతో కాంగ్రెస్‌కి మిగిలేది శూన్యమేనని అంటున్నారు.ఇక మరోమంత్రి కోమటిరెడ్డి సోదరుల వివాదాస్పద వ్యాఖ్యలతో ప్రతిపక్షాల చేతికి ఆయుధాలు ఇచ్చినట్లవుతోంది.ఇక తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవహార శైలి కూడా వివాదాస్పదంగా ఉంటోంది. వాస్తవానికి మొదటి నుంచి పొన్నంది రాజకీయాల్లో దూకుడు వైఖరే.అనూహ్యంగా నియోజకవర్గాన్ని మార్చుకుని గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన పొన్నం ప్రభాకర్‌కి మంత్రి పదవి దక్కింది.మంత్రిగా పొన్నం పదవి అందుకున్న తర్వాత ఆయన వ్యవహార శైలిపై అనేక ఆరోపణలు వస్తున్నాయి.వివిధ పనుల నిమిత్తం తనని కలవడానికి వచ్చే ప్రజల విషయంలో మంత్రి పొన్నం కసురుకుంటారనే ఆరోపణలున్నాయి. తమ గెలుపులో కీలక భూమిక పోషించిన స్థానిక నియోజకవర్గ ప్రజలను కూడా ఆయన పట్టించుకోరనే విమర్శలున్నాయి.పైగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సహచర సీనియర్ మంత్రి విషయంలో కూడా పొన్నం అనుచితంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పుడు మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విషయంలో ఆయన మాట్లాడిన తీరు పూర్తిగా ప్రభుత్వానికి,పార్టీకి తీరని డ్యామేజ్ చేసింది. ఇలాంటి అహంకార పూరిత వ్యాఖ్యలు రాజకీయాల్లో ఎన్నటికీ మంచివి కావు.వాస్తవానికి గడిచిన ఎన్నికల్లో స్థానికంగా తన నియోజకవర్గం కరీంనగర్‌లో పరిస్థితుల అనుకూలంగా లేవనే కారణంతో హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి పొన్నం బరిలో దిగారు.అప్పటి స్థానిక శాసనసభ్యుడు వొడితల సతీష్ మీద ఉన్న వ్యతిరేకతలో పొన్నం ప్రభాకర్‌కు ప్రజలు పట్టం కట్టారు. కరీంనగర్‌లో పొన్నం ప్రభాకర్, గంగుల కమలాకర్,బండి సంజయ్‌లు ముగ్గురూ కుమ్మక్కు రాజకీయాలు చేస్తారనే ప్రచారం ఉంది. నీకు నేను..నాకు నువ్వు అనే తరహా రాజీకీయం వీరి మధ్య ఉంటుందనే ఆరోపణలున్నాయి.కావాలనే పొన్నం ప్రభాకర్ తెలివిగా కరీంనగర్‌ని కాదని హుస్నాబాద్‌ని ఎంపిక చేసుకున్నారని అంటారు. ఇదంతా ఇలా ఉంటే మంత్రిగా పొన్నం ప్రభాకర్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన వ్యవహార శైలిలో తీవ్ర మార్పులు వచ్చాయంటారు.మాటతీరు నుంచి తనని కలవడానికి వచ్చే ప్రజలతో మమేకం అయ్యేదాకా అన్నీ చిరాకుగానే ఉంటాయని స్థానికుల నుంచి వస్తున్న ఆరోపణలు.ఇటీవల తెలంగాణ సెక్రెటేరియట్‌లో ఆంధ్రప్రదేశ్‌కి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ మహిళా నేత కన్పించింది.మాటల సందర్భంలో ఆమె మాట్లాడుతూ..మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవహార శైలి మీద ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.గతంలో పొన్నం ప్రభాకర్ స్టూడెంట్ యూనియన్ నేతగా ఉన్నప్పుడు ఓ సమావేశానికి హాజరయ్యే సందర్భంలో తమ ఇంటిలో భోజనం చేశారని..ఆనాడు ఆయనను తాము అత్యంత మర్యాదగా ఆహ్వానించి భోజనం పెట్టామని..కానీ ఇటీవల ఆయన మంత్రిగా ఉన్న సందర్భంలో ఏదో పని మీద ఆయనని కలవాలని ప్రయత్నిస్తే ఆయన తమ విషయంలో




అమర్యాదగా వ్యవహరించారని వాపోయారు. అధికారం అనేది రాజకీయ నాయకులకు తలకెక్కిన మత్తుగా ఉండరాదనేది ప్రతీ రాజకీయ నాయకుడికి వర్తిస్తుంది.ఇప్పుడు పొన్నం రాజకీయ ఎదుగుదలకు ఇలాంటి వ్యవ హారశైలి ఏమాత్రం ఉపయు క్తం కాదు.పైగా పార్టీ పరువు కూడా పూర్తిగా ప్రజల్లో పలచన అవుతుంది. ఇప్పుడు సందర్భం వచ్చింది కావున చెప్పాల్సి వస్తోంది. వాస్తవానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చే సందర్భంలో ఒకరిద్దరు మంత్రులు మినహా మెజార్టీ మంత్రులు ప్రజలకు సరియైన సమయం ఇవ్వడం లేదనే ఆరోపణ బలంగా ఉంది.గంటల తరబడి ఎదురు చూసినా కొందరు మంత్రులు,అధికార పార్టీకి చెందిన మెజార్టీ శాసనసభ్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని..ఇది పార్టీ మీద ప్రభుత్వం మీద సానుకూల భావన ఏర్పడకుండా ప్రతికూలంగా మారే ప్రమాదం ఉందని అంటున్నారు. ఇప్పటికే మౌత్‌టాక్ ద్వారా ప్రభుత్వం మీద మంత్రులు, ఎమ్మెల్యేల మీద వ్యతిరేక ప్రచారం ప్రజల్లో బలంగా పోయింది.దీన్ని అడ్డుకోవడం సీఎం రేవంత్ రెడ్డికే కావడం లేదు.గత కేసీఆర్ హయాంలో కూడా ఇలాంటి పొరపాట్లే జరిగాయి.ప్రజలతో మమేకం కాకుండా కేసీఆర్, కేటీఆర్ ఓ మహారాజుల్లా వ్యవహరించారు. తమని కలవాలంటే సీనియర్ నేతలకే కుదిరేది కాదు.ఇక సామాన్యుల సంగతి దేవుడెరుగు.దీన్ని చూసి తమ అధినేతలే ఇలా ఉంటే ఇక నాటి ఎమ్మెల్యేల వ్యవహార శైలి మరింత దారుణంగా ఉండేది.ఒకరిద్దరు మినహా మిగతా శాసనసభ్యులు ప్రజలతో మమేకం అయ్యే విషయంలో దారుణంగా వ్యవహరించడంతో గడిచిన ఎన్నికల్లో అంతా ఇంటిదారి పట్టిన విషయం తెల్సిందే.ఈ గుణపాఠం నేటి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నేర్చుకోలేకపోతున్నారనే ప్రచారం జోరుగా ఉంది.సీఎం రేవంత్ నుంచి స్థానిక ప్రజాప్రతినిధి దాకా కొందరు మినహా అంతా కేసీఆర్ తోవలోనే నడుస్తున్నట్లుగా ప్రచారం ఉంది.కొందరు ప్రజాప్రతినిధుల అహంభావ వ్యవహార శైలి, నడవడిక,మాటల తీరుతో వచ్చే ఎన్నికల్లో హస్తానికి మిగిలేది శూన్యమేనని జనం అంటున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో కొండా సురేఖ,కోమటిరెడ్డి బ్రదర్స్,పొన్నం ప్రభాకర్ వంటి వారి వ్యవహార శైలి మరింతగా ప్రతిపక్షానికి అధికారాన్ని దగ్గర చేసేలా ఉంది.ఇప్పటికైతే మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వివాదం ముగిసిందని బయట ప్రపంచానికి కాంగ్రెస్ పెద్దలు చెప్పినా.. ఏర్పడిన డ్యామేజ్ తీరనిదే.వివాదం తాత్కాలికంగా ముగిసినా వర్గ విభేదాలు లోలోపల రగులుతూనే ఉంటాయి.ఇప్పటికే ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురికి మంత్రి పదవులు ఇవ్వడంతో ఆధిపత్య కొట్లాటలు తారాస్థాయికి చేరాయి. అయినా రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా ఒక ఉమ్మడి కరీంనగర్ నుంచే అధిక సంఖ్యలో మంత్రి పదవులు ఇవ్వడం కాంగ్రెస్ అధిష్ఠాన రాజకీయ వైఫల్యమే.ఎందుకంటే ఒక ప్రాంతం నుంచే అధిక సంఖ్యలో మంత్రి పదవులు ఇస్తే ఆధిపత్య ధోరణులు,ఒకరి మీద ఒకరు ద్వేషాలు,వర్గాలు సహజంగా తయారవుతాయి. ఇప్పుడు ఉమ్మడి కరీంనగర్‌లో ఇదే పరిస్థితి ఉంది.తాజాగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మీద మరో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు కూడా ఇదే కోణంలో జరిగి ఉంటాయి.పైగా పొన్నం పక్కనే ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధం ఉన్న మరో మంత్రి వివేక్ ఉండటం గమనార్హం.ఈ విషయంలో మంత్రి వివేక్‌కు ఏం సంబంధం లేకున్నా ఆయన కూడా ఈ వివాదంలో ఇరకక తప్పలేదు.ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం మంత్రుల వ్యవహార శైలి, మాట తీరు,ప్రజలతో మమేకం అయ్యే విషయాల మీద గట్టిగా దృష్టినిలపాల్సిన అవసరం ఉంది.అలాగే ప్రజలతో అమర్యాదగా ప్రవర్తించే శాసనసభ్యుల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి. వీటన్నింటికి తోడు మంత్రులు..మంత్రులే ద్వేషాలతో ఒకరి మీద ఒకరు రగిలిపోతుంటే చేయికి డ్యామేజ్ మిగులుతుంది.ఇలాంటి డ్యామేజ్‌లకు ఇప్పుడే సరియైన వైద్యం చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షం ఇంట్లో కూర్చున్నా అధికారాన్ని హారతి పల్లెంలో పెట్టి అప్పజెప్పడం చూడబోయే పరిణామమే.ఇప్పుడు మంత్రులు పొన్నం,అడ్లూరి మధ్య నెలకొన్న వివాదం కులాల కొట్లాట కానేకాదు..అది కేవలం ఆధిపత్య, అహంకార వైఖరితోనే.ఆ సందర్భంలో అక్కడ దళిత మంత్రి కాకుండా ఇంకొకరు ఉన్నా పొన్నం నోటి నుంచి అలాంటి అహంకార మాటలే విన్పించేవి.అయితే ఈ వివాదాన్ని కొందరు రాజకీయం చేసి లబ్ధి పొందాలని చూస్తున్నారు.ఇలాంటి అవకాశాలను ప్రతిపక్షాలకు అందించడంలో కాంగ్రెస్ పార్టీకి మించి మరో పార్టీ ఉండదు.అది ఆ పార్టీ ప్రత్యేకత.జరగాల్సినంత డ్యామేజ్ జరిగిపోయాక ఇక వివాదం ముగిసిందని టీపీసీసీ చీఫ్ చెప్పడంలో వింతేమి ఉంది.అది సహజ పరిణామమే కదా? ఇన్నేండ్ల రాజకీయాల్లో అందరికీ తెల్సిన రాజీకీయమే కదా?

................................

మానసాని కృష్ణా రెడ్డి
9618616110

**ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురికి మంత్రి పదవులు ఇవ్వడంతో ఆధిపత్య కొట్లాటలు తారాస్థాయికి చేరాయి. అయినా రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా ఒక ఉమ్మడి కరీంనగర్ నుంచే అధిక సంఖ్యలో మంత్రి పదవులు ఇవ్వడం కాంగ్రెస్ అధిష్ఠాన రాజకీయ వైఫల్యమే.**

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్**

**వాస్తవం:రామడుగు**



వన్నారం ,కొక్కెరకుంట( ఎంపీటీసీ) పరిధిలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులదే గెలుపని,ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీ అభ్యర్థులదే హవా అని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ అధిక ఎంపీటీసీ స్థానాలు గెలుచుకుని ఎంపిపి స్థానాన్ని కైవసం చేసుకుంటుందని తెలిపారు. అదేవిధంగా జడ్పిటీసీ స్థానాన్ని కూడా గెలుచుకుంటుందని తెలిపారు. టికెట్లు ఎవరికి వచ్చిన కార్యకర్తలు అందరూ కూడా సమిష్టిగా పనిచేయాలని సూచించారు. పార్టీ విజయానికి కార్యకర్తలు వెనుకంజ వేయకుండా పని చేయాలని అన్నారు.పార్టీ కి వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం ఇంచార్జి గుంట అశోక్ మండల శాఖ ఉపాధ్యక్షులు వేముండ్ల కుమార్ , బీజేవై ఎం ప్రధాన కార్యదర్శి దయ్యాల రాజు మాజీ సర్పంచ్ అభిషేక్ రెడ్డి,శవ్వాళ్ళ అక్షయ్ బూత్ కమిటీ అధ్యక్షులు బత్తిని సాయి గుంట సంజీవ్ కట్టుకోల మహేష్,నాగం రమేష్, కోడూరు గంగరాజు, సీనియర్ నాయకులు కొండ్ర శ్రీనివాస్, వేముండ్ల లచయ్య, బత్తిని శంకర్ గౌడ్ ఎంపీటీసీ పాల్గొన్నారు.

# శంకుస్థాపనలకే పరిమితమైన తండా రోడ్డు

**డాంబర్ రోడ్డు... దేవుడెరుగు**

**కనీసం మట్టిని పోసి గుంతలైన పూడ్చండి**

**అధికారులకు ఇర్విన్ రైతుల వేడుకోలు**

**వాస్తవం :మాడుగుల**



మండలంలోని పలు గ్రామాల రహదారులు ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.కొన్ని రోడ్ల నిర్మాణానికి గత ప్రభుత్వంలో శిలాఫలకాలు ఓపెన్ చేసి వదిలేశారు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల తర్వాత హుటాహుటిన శంకుస్థాపనలు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసి కూడా దాదాపు ఆరు నెలలు దాటుతున్న నేటికీ కనీసం మరమ్మతులు చేయకపోవడంతో.కొన్ని చోట్ల రోడ్డు వర్షానికి కోసుకుపోయి కాలువలను దర్శనమిస్తున్నాయి. మండల సమీపంలోని ఇర్విన్ గ్రామపంచాయతీ నుండి గంగ్య నగర్ చౌటకుంట తండా అందుగుల అంతంపేట రోడ్డు వరకు వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురౌతున్నారు. అధిక వర్షాలకు రోడ్ అంతా బురదమయం కావడంతో కనీసం కాలిబాటన కూడా నడవలేని విధంగా ఉన్నాయి.ఇర్విన్ నుండి గంగ్య నగర్ తండా రోడ్డులో అధిక సంఖ్యలో వ్యవసాయ పొలాలు ఉండడంతో పత్తి తీసే సీజన్ కావడంతో రైతులకు చాలా ఇబ్బందికరంగా కనీసం ఎడ్ల బండి పోవడానికి కూడా వీల్లేకుండా రోడ్డు గుంతల గుంతలుగా మరి చెరువును తలపిస్తున్నాయని రాకపోకలకు అంతరాయం కలుగుతుంది డాంబర్ రోడ్డు వేసేది దేవుడెరుగు కానీ కనీసం మట్టి పోయించి మరమ్మతులు చేపట్టాలని వివిధ గ్రామాల ప్రజలు నాయకులను అధికారులను కోరుతున్నారు.

# పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా తాడూరి కిష్టయ్య ఎన్నిక

**యాదాద్రి భువనగిరి : వాస్తవం**



పెన్షనర్స్ సంఘం భువనగిరి యూనిట్ ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో తాడూరి కిష్టయ్య జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శిగా మాటూరి చంద్రయ్య, ఫైనాన్స్ సెక్రటరీగా డి. ఆగయ్య, అసోసియేషన్ అధ్యక్షుడిగా భువనగిరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా పి. శోభారాణి, జాయింట్ సెక్రటరీగా వి. ప్రదీప్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా టీ. నరసింహ స్వామి, పబ్లిసిటీ సెక్రటరీగా మచ్చ ఆంజనేయులు, జిల్లా కౌన్సిలర్లుగా సత్యనారాయణ రెడ్డి, పి. రవీందర్, ఏ. నారాయణ ఎన్నికయ్యారు.సమావేశంలో ముఖ్య అతిథిగా కే. మోహన్ రెడ్డి పాల్గొనగా, మాజీ జిల్లా అధ్యక్షులు రేకల ఆనందం, మాజీ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఎన్నికల అధికారి నరసింహారెడ్డి, గౌరవాధ్యక్షుడు పాండురంగారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తాడూరి కిష్టయ్య మాట్లాడుతూ, పెన్షనర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**




**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 ఏండ్లు అయిన సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఆయా శాఖల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం ఎలా అమలులోకి వచ్చింది? చట్టంతో ప్రజలకు ఉపయోగపడే వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాఅదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. సమాచార హక్కు చట్టం కింద ఎవరైనా ప్రభుత్వ కార్యాలయాల సమాచారం, ఉద్యోగుల విధులు, బాధ్యతలు తదితర సమాచారాన్ని తెలుసు కోవచ్చని స్పష్టం చేశారు. దేశ భద్రత, రహస్య ఇతర ఇబ్బందులు ఎదురయ్యే సమాచారం మినహా అన్ని ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్ డిఓ వెంకటేశ్వర్లు, డీఆర్ డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం హక్కు మాత్రమే కాదు, బాధ్యత

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రాధిక జైస్వాల్**




**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

మనిషి మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం తన హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా అని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి (సీనియర్ సివిల్ జడ్జి) రాధిక జైస్వాల్ అన్నారు. ఎల్లారెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం "ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని" పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్, ఎస్ఐ రాహుల్ రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

వాస్తవం : వేములవాడ




మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలోనిగుమ్మి పుల్లయ్య భవన్ లో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె రవిచంద్రన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి. జైపాల్ రెడ్డి , సిపిఐ జిల్లా కార్యదర్శి మంద. సుదర్శన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీసం వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ప్రమాదభీమా రూ 25 లక్షలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు కార్డులు, ఇఎస్ఐ, ప్రావిడె ట్ ఫండ్ సౌకర్యాలు కల్పించాలని, వారంలో ఒక రోజు పూర్తి రోజు సెలవు ఇవ్వాలని, పండగ సెలవులు ఇవ్వాలని, వాహనాలకు అన్నింటికీ ఇన్సూరెన్స్ లు చేపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అధ్యక్షులు అజ్జ వేణు, మున్సిపల్ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి పందుల మల్లేశం, కళ్ళేపెల్లి నర్సన్న, నరేష్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక




వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7 న తేదీ రోజున జరిగిన జూనియర్ నెట్ బాల్ పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు కే. తనీష్ (9వ తరగతి), జి. సాయి చరణ్ రెడ్డి,ఈ. జశ్వంత్ రావు (8వ తరగతి) సత్తా చాటారు.ఈ నెల 9,10 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు.ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థులను అభినందించి క్రీడల పట్ల ఆసక్తి ,నైపుణ్యాలు ఉన్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ రాష్ట్ర, జాతీయస్థాయి లో పాల్గొనే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీదేవి,ప్రిన్సిపాల్ విజయ్,వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పేరిట వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మూత వేయొద్దు

వాస్తవం: కోనరావుపేట



అభివృద్ధి పేరిట వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మూతవయొద్దని భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల శాఖ డిమాండ్ చేసింది.కోనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ అధ్యక్షతన బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బాలాజీ మాట్లాడుతూ.... రాజన్న ఆలయాన్ని అభివృధి చేయాలని అభివృద్ధికి మా భారతీయ జనతా పార్టీ ఎప్పుడు కూడా సహకరిస్తూ ఉంటుందని, అభివృధి పేరట ఆలయాన్ని మాసివేయడం సరి పద్ధతి కాదని, ఈ అభివృధి ఏ ఆగమన శాస్త్రం ప్రకారం జరుగుతుందని మీరు చెప్పుతున్నారు.ఆ ఆగమన శాస్త్రంలో దర్గాను ఉండాలని ఉందా? చెప్పండి దర్గాను ఇక్కడ నుండి తోగించలని, మసీదులలో హిందూ దేవి దేవతల ఉన్నాయి. అలా లేని పక్షంలో దర్గాను ఇక్కడ నుండి తోగించలని కోరారు.అలాగే హిందూ దేవి దేవతల ను పూజించే భక్తులు కు దర్శనం ఇవ్వాలని కోరడం జరిగిందని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వచ్చి భక్తులకు దర్శనం చేయిస్తామని హెచ్చరించారు.

# దామన్న మృతి తీరని లోటు



వాస్తవం : తిరుమలగిరి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంగాల దానియల్. దామోదర్ రెడ్డి ఆకస్మిక మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన తుంగతుర్తి నియోజకవర్గం లోని ప్రతీ కార్యకర్తను పలకరించి బాగోగులు తెలుసుకునేవాడని గుర్తుచేశారు. దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తంరెడ్డి ని కలిసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతకాయల సుధాకర్, మండల నాయకులు మద్దూరి రవి, కొడారి వెంకన్న, పోతారాజు వెంకటయ్య, అంజయ్య, దానయ్య పాల్గొన్నారు.

# స్కూల్ ఫీజులు చెల్లించాలని విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన



వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు రాస్తారోకో నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వద్ద రాజీవ్ రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. దీనితో రాజీవ్ రహదారిపై రవాణా స్తంభించింది.రోడ్డు కిరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. స్థానిక ఎస్సై లక్ష్మణ్ రావు తన సిబ్బందితో వచ్చి ఆందోళనకారులను రోడ్డుపై నుండి పక్కకు జరిపారు.ఈ సందర్భంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో తమ పిల్లల భవిష్యత్తు రోడ్డుపై పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు రాకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ పిల్లలను పాఠశాలకు రానివ్వడం లేదని అన్నారు. తమకు కావాల్సింది ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత బియ్యం కాదని,ఉచిత విద్య, ఉచిత వైద్యం అని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఫీజులు చెల్లించి, తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.




## రాజన్న ఆలయ దర్శనాలు నిలిపితే

# ఆందోళనలు తప్పవు

### పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్

**వాస్తవం: వేములవాడ**

వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో దర్శనాలు నిలిపివేయాలనే చర్యలు తీసుకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ హెచ్చరించారు. పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ.... దేశ వ్యాప్తంగా ఎన్నో దేవాలయాలను అభివృద్ధి చేసినా ఎక్కడా దర్శనాలు నిలిపిన దాఖలాలు లేవని, వేములవాడలో కూడా అదే పద్ధతి కొనసాగించాలని డిమాండ్ చేశారు. దర్శనాలు నిలిపితే బీజేపీ పక్షాన తీవ్ర నిరసనలు, ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఏ హిందూ ఆలయాల్లోనూ దర్గాలు ఉండవని, వేములవాడలో దర్గా ఎందుకు ఉందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. హిందూ ఆలయాల్లో సమాధులు ఉంటే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ....శ్రీ భీమన్న గుడిలో ఏర్పాట్లు పూర్తికాకముందే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేస్తామని వినిపిస్తోందని, అలాంటి నిర్ణయం తీసుకుంటే బీజేపీ పక్షాన భారీ స్థాయిలో ధర్నాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు పిన్నింటి హన్మాండ్లు, గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి, కట్కం శ్రీనివాస్, రేగుల రాజకుమార్, మామిండ్ల లక్ష్మీరాజం, సగ్గు రాహుల్, బిల్ల కృష్ణ, నామాల శేఖర్, నేరెళ్ల సాయి, కీసర యశ్వంత్ పాల్గొన్నారు.



## ఒక్కరోజులో 20 ఆపరేషన్‌లు

### వైద్యులకు సూపరింటెండెంట్ అభినందనలు



**వాస్తవం: వేములవాడ**

వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో మరో సారి ఒకరోజులో 20 వివిధ రకాల ఆపరేషన్‌లు విజయవంతంగా బుధవారం నిర్వహించారు.ఇందులో సాధారణ కాన్పులు 4, ఆపరేషన్‌లతో 9, కంటి ఆపరేషన్‌లు 4, జనరల్ సర్జరీలు 2 , ఆర్థో ఆపరేషన్ ఒకటి నిర్వహించారు. ఆపరేషన్ లు చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్‌లు సంధ్య, సోనీ, మాధవి, పిల్లల వైద్యులు సుభాషిణి, చారి, రమణ, ఆర్థోపెడిక్ డాక్టర్ అనిల్,మత్తు వైద్యులు రాజశ్రీ, తిరుపతి, రవీందర్, కంటి వైద్యులు డాక్టర్ రత్నమాల, నర్సింగ్ ఆఫీసర్స్ ఝాన్సీ, జ్యోతి, అనసూయ, బ్లోసమ్, ఇతర సిబ్బందిని ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ పెంచలయ్య అభినందించారు.

# పోషకాహారమే ఆరోగ్యానికి సోపానం

### మహాదేవపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ రత్న రాధికారెడ్డి

**వాస్తవం : కాటారం**

కాటారం మండలం అంకుసాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా సీడీపీఓ రత్న రాధికారెడ్డి హాజరయ్యారు. కార్యక్రమం అంగన్వాడీ టీచర్ షాహెద్ బేగం ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడిన రత్న రాధికారెడ్డి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ, పోషకాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించి, వారిని సాధారణ స్థితికి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



మహిళలు, గర్భిణీలు సరైన పౌష్టికాహారం తీసుకుంటే రోగాల బారిన పడకుండా ఉండటమే కాకుండా ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వగలరని ఆమె పేర్కొన్నారు.పౌష్టికాహారం వల్ల రక్తహీనత నివారించవచ్చని, అందువల్ల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు వంటి ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని ఆమె సూచించారు.

## కాళేశ్వరం దేవస్థానంలో కార్తీకమాస లక్షపత్రి పూజలు



**వాస్తవం : కాటారం**

కార్తీక మాసం సందర్భంగా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం, కాళేశ్వరం లో లక్ష పత్రి పూజలు వైభవంగా నిర్వహించబడనున్నాయి అని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి మహేశ్ తెలిపారు. లక్ష పత్రి పూజలు నిర్వహించదలచిన భక్తులు 8,000/- రూపాయలు దేవస్థానం కౌంటర్లో చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.అలాగే, ప్రతి రోజు ఒక రోజు ఐదు (5) పూజలు మాత్రమే నిర్వహించబడతాయని తెలిపారు.కార్తీక మాసంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దివ్య కృపకు పాత్రులు కావాలని దేవస్థానం అధికారులు ఆకాంక్షించారు.

## కొలన్ హనుమంత్ రెడ్డికి

# మాదిగల అలయ్ బలయ్ ఆహ్వాన పత్రం

**వాస్తవం ఆర్ సి:కుత్బుల్లాపూర్:** మాదిగల అలయ్ బలయ్ ఆహ్వాన పత్రికను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి కి ఇచ్చి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగల అలయ్ బలయ్ కార్యక్రమం ప్రతి సంవత్సరం లాగానే అక్టోబర్ 12 న వి ఐ పి ఫంక్షన్ హాల్ సూరారం నందు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నాము, కావున పార్టీలకు, సంఘాలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ పాల్గొనవలసిన సందర్భం అని మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ అన్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ మాదిగల ఐక్యత, ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే "మాదిగల అలయ్ బలయ్" వేడుకలో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని సామాజిక సమరసతను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. "మాదిగ సమాజ అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ వేడుకకు రావాలని, ఇది కేవలం సాంస్కృతిక వేడుక మాత్రమే కాక, సమాజ ఐక్యతకు ప్రతీక" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహా ఎమ్ ఆర్ పి ఎస్ మీడియా ఇంచార్జి రాగాల ఆనంద్ కుమార్ మాదిగ ఎంఆర్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరించని వారితో ప్రతిజ్ఞ



**వాస్తవం: గోదావరిఖని ఆర్ సి :** వాహనదారులకు రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా స్థానిక మున్సిపల్ చౌరస్తా వద్ద సిఐ రాజేశ్వరరావు, ఆధ్వర్యంలో ఎస్ ఐ హరిశేఖర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది హెల్మెట్ ధరించని వాహనదారులను ఆపి వారితో "హెల్మెట్ తప్పని సరిగా ధరిస్తానని"ప్రతిజ్ఞ చేయించారు.

## తాళ్ళ రాంపూర్‌లో పోషణ మాసం



వాస్తవం :ఏర్గట్ల : మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామంలో భీంగల్ సీడీపీఓ స్వర్ణలత, ఏసీడీపీఓ జ్ఞానేశ్వరి,సూపర్ వైజర్ సరస్వతి ఆధ్వర్యంలో, పోషణ మాసంలో భాగంగా భేటీ జన్మోత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పుట్టిన ప్రతి ఆడపిల్లను చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే నినాదంతో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం కార్య క్రమం నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ విజయ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

**వాస్తవం:మంథని**

బుధవారం మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ ఈనెల 14,15 తేదీలలో రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్‌లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్,ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షులు భూపాల్ హాజరవుతున్నారని అన్నారు. మొదటిరోజు భారీ బహిరంగ సభ ప్రదర్శన ఉంటుందని రెండవ రోజు ప్రతినిధుల సభ జరుగుతుందని అన్నారు.



గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బుడిద గణేష్,యూనియన్ నాయకులు చందు, మల్లేష్,గట్టయ్య, భాగ్య, పోచమ్మ పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘ ఫంక్షన్ హాల్‌కు నిధులు మంజూరు

### దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**వాస్తవం:మంథని**

మంథని మున్సిపల్ పరధి లోని బోయిన్ పేట్‌లో ముదిరాజ్ సంఘ ఫక్షన్ హాల్ కోసం ఐటి మంత్రి శ్రీధర్ బాబు 15 లక్షల రూపాయలు సాంక్షన్ చేయించగా ఈ ఫండ్ సరిపోదని ముదిరాజ్ సంఘాల నాయకులు కోరగా ఇంకా దీన్ని పెంచాలి అన్న వెంటనే మంత్రి స్పందించి అప్ గ్రేడ్ చేయించి 20 లక్షలు రూపాయల నిధులు సాంక్షన్ చేయించడం జరిగింది. మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం మంథని మున్సిపల్ పరిధిలో బోయిన్ పేట్‌లో



రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోలు శివ,బోయిన్ పేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ కుల సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో హరీష్



**వాస్తవం:రామడుగు**

రామడుగు మండలం వెంకట్రావుపల్లి,దాని అనుబంధ గ్రామం అయిన కిష్టంపల్లె గ్రామాల్లో రామడుగు మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎన్నికలలో భాగంగా మండల నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

వరి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్(2025-26) ధాన్యం కొనుగోళ్ల సన్నాహక సమావేశం వివిధ శాఖల అధికారులు, ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎం ఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.....ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. అవసరమైన గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369






నిర్ణయించిదని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో డీసీఎస్ఓ చంద్రప్రకాష్, జిల్లా మేనేజర్ రజిత డీఏఓ అఫ్జల్ బేగం, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఓ రామకృష్ణ, డీఎంఓ ప్రకాష్, అదనపు డీఆర్ డీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం



**వాస్తవం :మాడుగుల**

మాడ్గుల మండలం కాంగ్రెస్ ముఖ్య నాయకులతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఖానా పూర్ గ్రామ పంచాయతీలోని ఎమ్మెల్యే నివాసంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎవరికి అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలని గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ కోసం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల్ మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2025-27 రిటైల్ మద్యం దుకాణాల

# కేటాయింపునకు దరఖాస్తుల స్వీకరణ

### ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి

**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

తెలంగాణ రాష్ట్ర మద్యనిషేధ,ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 2025-27 సంవత్సరాలకు రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు నోటిఫికేషన్ విడుదల చేయబడిందని పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు రూ.3,00,000/- (నాన్ రిఫండబుల్) దరఖాస్తు రుసుముతో జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఆఫీసర్,పెద్దపల్లి వద్ద తమ దరఖాస్తులు సమర్పించవచ్చు. దరఖాస్తు చేసుకునే వారికి కనీస వయస్సు 21 సంవత్సరాలు ఉండాలి.ఒక్క వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాలకైన వేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. దరఖాస్తుతో మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, లేదా పాన్ కార్డు విద్యా ధ్రువీకరణలు,కుల ధృవీకరణ పత్రం లేదా సెల్ఫ్ డిక్లరేషన్ ధరకాస్తు (గౌడ/ఎస్.సి) కలిగి ఉండాలని తెలిపారు.రెండేళ్ల కాలానికి లైసెన్స్‌లు 01-12-2025 నుంచి 30-11-2027 వరకు అమలులో ఉంటాయి.దరఖాస్తులు 26-09-2025 నుండి 18-10-2025 వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు స్వీకరించబడతాయి. మద్యం షాపు దక్కించుకున్న వ్యక్తి 15/11/2025 వరకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు కార్యాలయంలో అందించాలని,జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారి కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం,ఎల్.ఐ.సి. భవనం ఎదురుగా,పెద్దపల్లి వద్ద దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులు పంపిణీ

### బిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు:



**వాస్తవం : మద్దూర్:**

మద్దూర్ మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని ఇంటింటా కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టామని మద్దూర్ మండల బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బన్నీ పటేల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోవింద్ పటేల్ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# ఓటరు జాబితాలో తప్పులను లేకుండా సరి చేయాలి

### మాజీ ఎంపిటిసి కర్రెవార్ రాములు

**వాస్తవం : మద్దూర్:**



కామారెడ్డి జిల్లా మద్దూర్ మండలంలోని ఓటర్ లిస్ట్ లలో తప్పుల తడాఖా భారీగా కనిపిస్తుందని ఇలాంటి తప్పులను సవరించాలని మద్దూర్ మాజీ ఎంపీటీసీ కర్రేవార్ రాములు ఎన్నికల అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆయన బుధవారం నాడు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. మద్దూర్ మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఓటర్ లిస్టులో తప్పుల తడకగా ఉన్న వాటి గురించి మాట్లాడారు. కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని ఎన్నికలు జరిగినప్పుడు కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు ఓటర్ సవరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పిస్తూ అలాగే ఎన్నికల ముందు చనిపోయిన వారి పేర్లు తొలగించాలని అన్నారు. డబుల్ పేర్లు రాకుండా చర్యలు చేపట్టాలని, ఎన్నికల కమిషనర్లు ఆదేశించడం జరుగుతుందని మాజీ ఎంపిటిసి వివరించారు.

# నిత్యావసర సరుకుల పంపిణీ

### క్లబ్ డైరెక్టర్ లయన్ గంట వెంకటరమణ రెడ్డి

**వాస్తవం:రామగిరి**



వ్యక్తిగత సేవ కార్యక్రమ దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ 320జి గవర్నర్ లయన్ కోదండరాం సింహరాజు పిలుపు మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.అనంతరం లయన్స్ క్లబ్ డైరెక్టర్ లయన్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యకలాపాలకు ప్రాధాన్యతనిచ్చే ఒక ప్రత్యేక దినోత్సవం పుస్కరించుకొని లయన్స్ క్లబ్‌లు "వి సర్వ్" అనే నినాదంతో సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుంది.లైన్స్ క్లబ్ సామాజిక బాధ్యతతో ముందడుగు వేస్తూ పేదవారికి అవసరమైన సమయంలో ప్రజలతో కలసి ఉండేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. సేవ చేయడం ద్వారా మన గ్రామంలో,సంఘంలో చిన్న చిన్న మార్పులు తీసుకురావచ్చు అనేందుకు ఈ రోజు నిర్వహించిన ఈ కార్యక్రమం అందుకు నిదర్శనం అని తెలిపారు.ప్రతి ఒక్కరు తమకు తోచిన సహాయం తోటి వారికి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ఎల్ సి ఐ ఎఫ్ కో ఆర్డినేటర్ మొల్మూరి శ్రీనివాస్,ఆది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా

# 'వాషింగ్టన్ సుందర్' తొలి సాంగ్ రిలీజ్

**వాస్తవం :ఆందోల్**



సత్య వినుగొండ, అను శ్రీ, శీతల్ భట్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'వాషింగ్టన్ సుందర్'. యస్.యస్. మూవీ కార్పొరేషన్ బ్యానర్ పై బిపేట ప్రేమ్ కుమార్ సమర్పణలో నిర్మిస్తున్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సిద్ధపడుతున్నారు. సత్య వినుగొండ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందన్ రాజ్ బొబ్బిలి చక్కటి సంగీతాన్ని అందించారు. ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన మొదటి సాంగ్ ని సెన్సేషనల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో, దర్శకుడు సత్య వినుగొండ మాట్లాడుతూ.. "చిన్నప్పుడు తన సొంత ఊరును వదిలిపెట్టి పారిపోయిన కుర్రాడు మళ్లీ 15 ఏళ్ల తర్వాత ఆ ఊరికి ఎందుకొచ్చాడు? వచ్చిన ఆ కుర్రాడు ఆ ఊరికి ఏం చేశాడు? మళ్లీ తన సొంత ఊరును వదిలి హైదరాబాద్ కు ఎందుకు వెళ్ళిపోయాడు? అనేదే 'వాషింగ్టన్ సుందర్' సినిమా కథ. ఈ సినిమాకి ప్రధానంగా సంగీతం హై లైట్ కానుంది. నందన్ రాజ్ బొబ్బిలి చక్కని సంగీతాన్ని అందించారు. ఈ చిత్రంలో నటించిన చక్కటి నటీనటులు అందరూ తమా తమ పాత్రల్ని సమర్థవంతంగా పోషించారు. సినిమా ఆద్యంతం హాయిగా సాగుతూ ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉంటుంది. ఈ 'వాషింగ్టన్ సుందర్' పక్కాగా మాస్ తో మేళవించిన చక్కటి ఎంటర్ టైనర్ అని చెప్పొచ్చు. నిర్మాణానంతర పనులన్నీ పూర్తి చేసుకొని అతిత్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది" అని తెలిపారు.

### భారతీయ జనతా పార్టీలో

# భారీ చేరికలు



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల యువకులు జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట గ్రామం నుండి అల్లం నవీన్, లింబాద్రి, ప్రవీణ్, నేవూరి శ్రీనివాస్ రెడ్డి ,చందనం రామకృష్ణ, పెద్దవిని వెంకట్ పలువురు యువకులు మరియు బుగ్గ రాజేశ్వర తండా గ్రామానికి చెందిన భాను శ్రీధర్ అరవింద్ రాజేష్ భూక్య మహేష్ బానోతులక్ష్మి పలువురు యువకులు భారతీయ జనతా పార్టీ  జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి  బిజెపి కండువా కప్పి పార్టీలోకి 100 మంది యువకులను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముద్దుల బుగ్గారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు గంటా బాలకిషన్ నంది నరేష్  పాల్గొన్నారు.

### గురుద్వార్‌లో

### ప్రత్యేక పూజలు చేసిన

# మాగంటి సునీత



**వాస్తవం : జూబ్లీహిల్స్**

శ్రీ గురు రాందాస్ జి మహారాజ్  491 జయంతి సందర్భంగా బుధవారం కమిటీ వారి ఆహ్వానం మేరకు వెంగళరావునగర్ డివిజన్‌లోని గురుద్వార్‌కి వెళ్ళి జయంతి వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు జూబ్లీహిల్స్ నియోజకవర్గ  బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని  మాగంటి సునీత గోపినాథ్.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.






## అభివృద్ధి పేరిట

# రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదు

### మండల బిజెపి అధ్యక్షులు మొకిలే విజేందర్



**వాస్తవం: చందుర్తి**

దక్షిణ కాశీగా పేరుగాంచిన  ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం పునఃనిర్మాణంలో భాగంగా రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదని బిజెపి చందుర్తి మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చందుర్తి బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజేందర్ మాట్లాడుతూ.... ఆలయ అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేసే పెద్ద కుట్ర జరుగుతుందని, ఇది హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని  దుయ్య బట్టారు. సుమారు వందల కోట్లతో కాశి, ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాల పునఃనిర్మానంలో అభివృద్ధి పనులు చేసినప్పుడు భక్తులకు దర్శనాలు నిలిపి వేయలేదని, మరి రాజన్న ఆలయంలో దర్శనాలు ఎందుకు బందు చేస్తున్నారని  సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా ఎక్కడైనా ముస్లిం మసీదులలో హిందువుల యొక్క సమాధులు ఉన్నా యా?మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకని ఆరో పించారు. వెంటనే పునఃనిర్మాణంలో భాగంగా దర్గాను ప్రత్యేక చోటుకు తరలించాలని, లేకుంటే బిజెపి పార్టీ పక్షాన ఊరుకునేది లేదని వ్యాఖ్యానించారు. ఈ సమా వేశంలో  బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చినుముల హనుమయ్య చారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పోశెట్టి రాకేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్, మండల కార్యదర్శి బంధం తిరుమల్ రెడ్డి, కొక్కుల నరేష్, గోస్కుల కమలాకర్, భూక్య తిరుపతి నాయక్, కుసుంబ లింగారావ్, రమణకర్ రావ్, తదితరులు, కార్యకర్తలు  పాల్గొన్నారు.

# న్యాయమూర్తి పై దాడి ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

### జాజాల రుద్ర కుమార్

**వాస్తవం: రాజేంద్రనగర్**




దేశానికే అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని సిపిఐ (ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ అన్నారు. న్యాయమూర్తి పై దాడిని ఖండిస్తూ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు పీ.సీ.కే. భాస్కర్ అధ్యక్షతన కాటేదాన్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం జరిగింది. బుధవారం జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రుద్రకుమార్ మాట్లాడుతూ... భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాని న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని చీకటి రోజుగా అభివర్ణించారు. దేశంలో రోజురోజుకు దళితుల, సామాజిక తరగతుల ఉన్నతిని కొంతమంది ఉన్మాదులు సహించలేకపోతున్నారని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో హింసకు తావు లేదని ఇలాంటి ఘటనలు న్యాయవ్యవస్థ గౌరవానికి తీవ్రమైన ముప్పు అని పేర్కొన్నారు. మతముష్కరుల పైశాచికత్వాన్ని ప్రతి ఒక్కరు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సచిన్, ప్రవీణ్, బాలరాజు, నరసింహ, దత్తు, వెంకటేష్ గౌడ్, రాము, స్థానిక కార్మికులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారికి గుంతలు పూడ్చివేత

**వాస్తవం:భీమారం**

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం భీమారంలో జాతీయ రహదారి మంచిర్యాల్ టూ జగదల్పూర్ రోడ్ భీమారంలో మీద పెద్ద గుంత పడింది. అనక మంది క్రింద పడుతున్నారు అని చెప్పడం జరిగింది.దాని మీద నుండే అనేక మంది నాయకులు అధికారులు పోతున్నారు. అధికారులకు ఆ సమస్య చెప్పి రెండు రోజులు అయిపోయింది. అధికారులకుఅయినా నిద్రావస్థలో పట్టించుకోని అధికారులు.దీనికి కూడా అసెంబ్లీలో బిల్లు పెట్టాలా.ఇక నేనే వెళ్లి ఆ గుంతని పూడ్చివస్తాను అని చెప్పడం జరిగింది.దానిలో భాగంగా బుధవారం వచ్చి సిమెంట్ కంకర వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమారం ఎస్సై కే శ్వేత, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





శంకరపట్నం ప్రజలకు

# ఆర్టీసీ కార్గో సేవలు

**శంకరపట్నం : వాస్తవం :**

కార్గో మేనేజర్ వెంకటనారాయణ ఆదేశాల మేరకు కేశవపట్నం బస్టాండ్ లో గల కార్గో కేంద్రాన్ని బుధ వారం రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకరపట్నం మండల ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన రవాణా సేవలు అందుబాటులో ఉన్నాయని ఈ సేవలు , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో మా సేవలు తక్కువ రేట్లతో వస్తువులను వేగంగా, భద్రంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నామని రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అన్వేష్, హుజురాబాద్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మౌళి, ఏజెంట్ తాళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తవక్కల్ పాఠశాలలో వన్యప్రాణి వారోత్సవాలు



**వాస్తవం:క్యాతన్‌పల్లి**

వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా రామకృష్ణాపూర్ తవక్కల్ పాఠశాలలో విద్యార్థుల కోసం "అడవులు వన్యప్రాణులు" అనే అంశంపై స్లోగన్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించబడ్డాయి. స్లోగన్ పోటీలో టీ.హర్ష 9వ తరగతి, 1వ బహుమతి, అభినవ్ 8వ తరగతి, 2వ బహుమతి, జె.అభినయ 9వ తరగతి, 3వ బహుమతి సాధించారు. చిత్రలేఖనం పోటీలో ఎం.అక్షర పదవ తరగతి, 1వ బహుమతి, కె.శ్రీచరన్, 8వ తరగతి, 2వ బహుమతి, ఎన్.కృతికా 9వ తరగతి, 3వ బహుమతి సాధించారు. వ్యాసరచన పోటీలో ఆర్.మాధురి 1వ బహుమతి, ఐ.మధుర 2వ బహుమతి, జి.సాయి సహస్ర 3వ బహుమతి సాధించారు. కార్యక్రమంలో మంచిర్యాల రేంజ్ అధికారి సంతోష్ పాల్గొన్నారు. వివిధ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను తవక్కల్ విద్యా సంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ అభినందించారు.






# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల సహాయం

**వాస్తవం :ఎండపల్లి**

ఎండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన వాడ్నాపురం శ్రీనివాస్18 నెలల క్రితం మరణించడంతో, వారి కుటుంబం కటిక పేదరికంతో బాధపడుతూ ఉంది, అతనికి తల్లి జెన్నవ్వ 65, భార్య శ్యామల, ఇద్దరు కూతుర్లు వైశాలి 13, అనన్య 9, కుమారుడు రిషి వర్ధన్ 10 ఉన్నారు, శ్రీనివాస్ మరణించడంతో వాళ్ళ కుటుంబం దీన స్థితిలో ఉంది, అది చూసిన అదే గ్రామానికి చెందిన, బిజెపి నాయకులు కోదురుపాక అశోక్, మరియు అరిగేలా స్వామి (మాజీ ఉపసర్పంచ్) లు, బీజేవైఎం జిల్లా సీనియర్ నాయకులు తిరుమల ప్రమోద్ దృష్టికి తీసుకొని వెళ్లడంతో, అతను తన మిత్రుడు ఎండి బాబర్ జన్మదినం సందర్భంగా వారికి



ఒక నెలకి సరిపడా బియ్యం,నిత్యావసర వస్తువులు అందించి వారికీ ధైర్యం చెప్పారు, భవిష్యత్తులో పిల్లల చదువల కోసం కూడా సహాయం చేస్తామని మనో ధైర్యాన్ని అందించారు, ఈ కార్యక్రమం లో అరిగేలా స్వామి, కోదురుపాక అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అలయ్ బలయ్ విజయవంతం కావడం

# జీర్ణించుకోలేకనే విమర్శలు

**టీఆర్ఎస్ రాష్ట్ర జిల్లా నాయకులు**

**వాస్తవం : అందోల్**

అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అలయ్ బలయ్ విజయవంతం కావడాన్ని జీర్ణించు కోలేకనే కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ జయపాల్ రెడ్డి, మాజీ ఏఎంసీ, చైర్మన్ జెడ్పి విప్ పి నారాయణ లు విమర్శించారు. వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఉన్న మాటలు మాట్లాడితే ఉలిక్కి పడుతున్న కాంగ్రెస్ నాయకులు నిజం మాట్లాడిన మాజీ మంత్రి టి హరీష్ రావుపై విమర్శలు చేయడం మీ స్థాయిని మరచి మాట్లాడటమేనన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి జైపాల్ రెడ్డి , మాజీ జెడ్పి విప్ పి.నారాయణ ముదిరాజ్ గారు, మాజీ ఏఎంసి చైర్మన్ డి బి



నాగభూషణం మాజీ ఎంపిపి చెంద్రయ్య టిఆర్ఎస్ పార్టీ టెక్మాల్ పుల్కల్ మండలాల అధ్యక్షులు బి.వీరప్ప, మాచర్ల విజయ్ . కుమార్ .పిఏసి ఎస్, చైర్మన్ యశ్వంత్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు పైతర సాయి కుమార్, లింగా గౌడ్, చాపల వెంకటేశం, రవి కుమార్, పేంద గోపాల్, రవి నాయక్, రొయ్యల సత్యం, డి.దుర్గయ్య, రొయ్యల శేఖర్, వెంకట్ గౌడ్, నారాయణ, జే. విజయ్ కుమార్, ఇమ్రాన్ ఖాన్, సాయి కుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రిటర్న్ ఆఫీసర్ రూమ్‌ల ఏర్పాట్ల పరిశీలన

**వాస్తవం: జైపూర్ :** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో 13వ తేదీ నుండి 10 ఎంపీటీసీ స్థానాలకు ఒక జెడ్పిటిసి స్థానానికి నామినేషన్ ప్రారంభ ప్రక్రియ గూర్చి ఆర్వో, ఏఆర్ఓలకు జిల్లా పరిషత్తు హై స్కూల్ జైపూర్‌లో ఏర్పాటు చేయడమైనది సదుపాయాలు ఏమేమి ఉన్నవి టేబుల్స్ కుర్చీలు ఎన్ని ఉన్నవి ఇంకా ఎన్ని అవసరమని మండలాధికారులు పరిశీలించినారు. మండలం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈరోజు తేది:-08/10/2025 రోజున జైపూర్ మండల అధికారులు జైపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ( జెడ్పిహెచ్ఎస్) నందు నామినేషన్ స్వీకరణ కేంద్రాల రిటర్న్ ఆఫీసర్ రూమ్ ల ఏర్పాట్లను పరిశీలించిన ఎం ఆర్ ఓ వనజ రెడ్డి,ఎంపీడీఓ జి సత్యనారాయణ,సి ఐ వేణు చందర్, ఎస్ ఐ శ్రీధర్, ఎంపీవో శ్రీపతి బాపూరావు, ఎం ఈ ఓ శ్రీనివాస్ కార్యా



లయ సూపరిడెంట్ భాగ్య లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ మధులత పాల్గొన్నారు, తదనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో మండలం లో ఎంపీటీసీ/ జడ్పీటీసీల ఓటర్ జాబిత లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. ఉదయ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి జైపూర్, బి. సాయి కిరణ్ పంచాయతీ కార్యదర్శి మిట్టపల్లి కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## శివశక్తి నగర్ ఫేస్ వన్ కమాన్ ప్రారంభం

**మేడిపల్లి :వాస్తవం :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ లో, శివ శక్తి నగర్ ఫేస్ -1 కమాన్ ను బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు చిరునామాలను సులభంగా తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో



మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ , మాజీ కోఆప్షన్ మెంబెర్ రంగా బ్రాహ్మణ గౌడ్, కంటెస్టెడ్ కార్పొరేటర్లు కొత్త ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై

# విచారణ నేటికి వాయిదా

**మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ**

**బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు**

**ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదనలు**

**గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?**

**ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా?**

**బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు? కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా?**

**ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా ?**

**తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు**



బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు.ఈ సంద ర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా?, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు?, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా?, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది.

హైదరాబాద్:
బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది.గురువారం మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్ట నున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభు త్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది ?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా?, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు?, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశా రా?, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిఫై అయ్యిందా అని ఏజీని ప్రశ్నిం చించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచా రణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరింది. ఇదిలాఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం.. జీవో 9ని జారీ చేసిన విష యం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల చేస్తూ సముద్రాల రమేశ్, బుట్టెంగారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఇదిలాఉండగా, బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు విచారణలో ట్రిపుల్ టెస్ట్ అంశం కీలకంగా మారింది. ట్రిపుల్ టెస్ట్‌ను పాటించకుండా రిజర్వేషన్లపై చట్టం చేయలేరంటూ పిటిషనర్ తరపు లాయర్ వాదించారు. 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఉన్న రిజర్వేషన్ల ప్రకారం..2021 డిసెంబర్‌లో ట్రిపుల్ టెస్ట్‌పై మార్గదర్శకాలు ఉన్నాయంటూ గుర్తు చేశారు. బీసీ జనగణన కోసం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు.. రిజర్వేషన్ల శాతం తేల్చాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నట్లు పిటిషనర్ తరపు లాయర్ గుర్తు చేశారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదన్నారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అంటున్నారని, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 2011 జానాభా ఆధారం అంటున్నారని, ఎస్టీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? ఆ లెక్కలు లేవని, ఎస్టీ, ఎస్టీల జనాభా తేలకుండా బీసీ రిజర్వేషన్ల పెంపు ఎలా అంటూ ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే కోర్టు కొట్టివేసిందంటూ పిటిషనర్ తరపు లాయర్ ప్రస్తావించారు.

# నవీన్ యాదవ్‌కే చేయి

**జూబ్లిహిల్స్ అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానం**

**ప్రతిష్ఠాత్మకంగా ఎన్నిక**

**గెలిస్తే విమర్శలకు చెక్**

**ఓడితే నలువైపులా విమర్శల దాడి**

**సీఎం రేవంత్‌కు ఈ ఎన్నికలో గెలుపే ముఖ్యం**

**సానుభూతా? సర్కార్ పనితీరా?**

**జూబ్లీహిల్స్‌లో హోరాహోరీ**



**వాస్తవం:హైదరాబాద్:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్‌ని ఆ పార్టీ ఖరారు చేసింది.ఈ మేరకు ఏసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నవీన్‌యాదవ్ పేరును అధికారికంగా ఖరారు చేస్తూ ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలుపొందాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కసరత్తు చేసింది. అందుకనుగుణంగా పలువురు పేర్లు తెరమీదకి వచ్చినా చివరికి నవీన్ యాదవ్ వైపే మొగ్గు చూపారు. సిట్టింగు బీఆర్ఎస్ శాసనసభ్యుడు మాగంటి గోపినాథ్ మృతిచెందడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.ఇక్కడ నుంచి మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీత బీఆర్ఎస్ నుంచి బరిలో ఉన్నారు. ఈ ఎన్నిక రేవంత్ రెడ్డి సర్కార్‌కి అత్యంత కీలకంగా మారింది.ఉప ఎన్నికల్లో గెలుపొందితే ఆయన ప్రభుత్వానికి సానుకూల భావన ఉందని అటు ఇంటా ఇటు బయటా విమర్శలకు చెక్‌పెట్టవచ్చు.ఒకవేళ ప్రతికూల ఫలితాలు వస్తే నలువైపుల నుంచి విమర్శల దాడిని రేవంత్ రెడ్డి ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే ఈ ఎన్నికను సీఎం రేవంత్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు.ఇందుకోసం మంత్రలను రంగంలోకి దించారు.అటు మజ్లిస్ మద్దతును కూడగట్టినట్లుగా సమాచారం. మరోవైపు దివంగత మాగంటి గోపినాథ్ సతీమణి బరిలో ఉండటంతో బీఆర్ఎస్ వైపు సానుభూతి ఉన్నట్లుగా ప్రచారం ఉంది.పైగా హైడ్రాతో కూడా అధికార పార్టీకి దెబ్బ ఉంటుందా అనే ఆందోళన ఉంది.ఈ పరిస్థితులన్నింటి నడుమ జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక సర్వత్రా ఆసక్తినెలకొనేలా చేస్తోంది.

## బస్సు మార్గాన్ని సందర్శించిన డిపో మేనేజర్ విజయ మాధురి



**శంకరపట్నం :వాస్తవం :**
శంకరపట్నం మండలంలోని రాజాపూర్, కాచాపూర్ గ్రామాలకు ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో గ్రామ ప్రజలు కరీంనగర్ రీజనల్ మేనేజర్‌కి ఫిర్యాదు చేశారు. బుధవారం కరీంనగర్ ఒకటవ డిపో మేనేజర్ విజయ మాధురి బస్సు రూటును సందర్శించారు. ఈ సందర్భంగా డిపో మేనే జర్ కేశవపట్నం బస్టాండ్ ఆవరణంలో బస్సు డ్రైవర్, కండక్టర్‌ను పిలిచి రాజాపూర్ కాచాపూర్ గ్రామాల నుండి బస్సు నడపాలని ఆదేశించారు.గ్రామస్థులు డిపో మేనేజర్ స్పందనపై సంతోషం వ్యక్తం చేశారు.



# అభివృద్ధి అంటే కూల్చివేతలేనా?

**గోదావరిఖనిలో మళ్లీ కూల్చివేతలు**

**రోడ్డున పడ్డ చిరు వ్యాపారులు**

**కాంగ్రెస్‌కు రామ'గండం'**

..................................

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీనగర్‌లో మళ్లీ కూల్చివేతలు మొదలయ్యాయి. బుధవారం జనమంతా చూస్తుండగానే దుకాణాలు ధ్వంసమయ్యాయి. ఓల్డ్ అశోక్ సెంటర్లో గల ప్రముఖ వీకే రెడ్డి టీ స్టాల్ నేలమట్టమైంది. దశాబ్దాల చరిత్ర కలిగి ఈ టీ స్టాల్‌కు చాలా ప్రత్యేకత ఉంది. అలాంటి వీకే రెడ్డి టీ స్టాల్ ఇప్పుడు మాయమైంది. బుధవారం రామగుండం నగర పాలక సంస్థ అధికారులు ఆపరేషన్ కూల్చివేతలకు కొనసాగింపు చర్యలు చేపట్టారు. వీకే రెడ్డి టీ పాయింట్‌ను నేలమట్టం చేశారు. అక్కడితో ఆగకుండా ఆ ఏరియాలోని మొబైల్ షాపులను సైతం కూల్చివేశారు. ఒకవైపు దుకాణాల నేలమట్టం జరుగుతుండగానే మరోవైపు వ్యాపారులు అందులోని రూ.లక్షల విలువైన సామగ్రిని బయటకు తీసుకవస్తూ నానా తంటాలు పడ్డారు. షాపులోని సామగ్రితో ఒక్కసారిగా రోడ్డున పడ్డారు. చాలా యేళ్లుగా ఇవే దుకాణాలను నమ్ముకొని ఉన్న తాము ఈ చర్యలతో జీవనాధారం కోల్పోయామని కన్నీటి పర్యంతమయ్యారు. దుకాణాలు నేలమట్టం చేస్తున్నారని విషయం తెలుసుకొన్న బాధితుల కుటుంబ సభ్యులు కూడా అక్కడకు చేరుకొని ఆవేదన చెందారు. కాగా, రోడ్ల వెడల్పులో భాగంగానే ఈ దుకాణాలు తొలగించాల్సి వచ్చిందని, గతంలోనే వ్యాపారులకు నోటీసులు అందజేసి గడువు ఇచ్చామని, ప్రస్తుతం రోడ్ల వెడల్పు పనులు సమీపంలోకి రావడంతో ఈ చర్యలకు ఉపక్రమించాల్సి వచ్చిందని అధికారులు పేర్కొన్నారు. నగరాన్ని అభివృద్ధి చేయాల్సిందే. దీన్ని ఎవరూ కాదనరు. అయితే వందలాదిమంది ఉపాధిని నేల మట్టం చేసే అభివృద్ధిని ఎవరూ హర్షించరు. ఎన్నో యేండ్లుగా నమ్ముకున్న షాపులను కూల్చివేసి ఇదే అభివృద్ధి అని గొప్పలు చెప్పుకునే పాలకుల వైఖరిపై జనం మండిపడుతున్నారు. అటు హైదరాబాద్ నగరంలో హైడ్రా పేరిట కూల్చివేతలు కావచ్చు.. ఇటు పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న కూల్చివేతలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న విషయం తెల్సిందే. ముఖ్యంగా పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఎన్నో యేండ్లుగా తమకు బతుకుదెరువు ఇస్తున్న షాపులను కండ్ల ముందే నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తే ఆ సగటు జీవుల బతుకులు ఛిన్నాభిన్నం కాక ఏం అవుతాయి. ఆ షాపులనే నమ్ముకుని తీసుకున్న రుణాలను చెల్లించలేక చాలామంది చిరువ్యాపారులు దిక్కుతోచని స్థితిలో పడిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. వాస్తవానికి గోదావరిఖని పట్టణంలో ఇరుకు రోడ్లలో జరిగే వ్యాపారంతోనే ఆ పట్టణానికి కళ. అక్కడ జరిగే వ్యాపారంతో ఎన్నో కుటుంబాలు బతుకుతున్నాయి. అయితే రోడ్ల వెడల్పు పేరిట ఉన్న వ్యాపారాన్నే పూర్తిగా తొలగిస్తామంటే ఇక అక్కడ వ్యాపారాలకు అవకాశం ఎక్కడ? అయితే ఇవేవీ పట్టని పాలకులు రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి పేరిట యథేచ్ఛగా కూల్చివేతలు చేపడతున్నారు. అయితే ఈ కూల్చివేతలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనే విధంగా అక్కడి నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవకతవకల మూలంగా అక్కడి స్థానిక శాసనసభ్యుడు కోరుకంటి చందర్ మీద ఉన్న తీవ్ర వ్యతిరేకతతో రామగుండం ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ని భారీ మెజార్టీతో గెలిపించారు. అయితే ఎన్నో ఆశల నడుమ గెలుపొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రామగుండంని అభివృద్ధి చేస్తాననే పేరుతో కూల్చివేతల యుద్ధాన్ని నెత్తిన ఎత్తుకోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ముందుగా నియోజకవర్గ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి పారదర్శకమైన పాలన అందించడం మీద దృష్టి నిలపకుండా బుల్డోజర్ల పాలననే నమ్ముకోవడంతో ఆయన మీద తీవ్ర వ్యతిరేకత అనతి కాలంలోనే నియోజకవర్గంలో తారాస్థాయిలో ఏర్పడటం గమనార్హం. గత పాలకులు ఆర్ఎఫ్‌సీఎల్ ఉద్యోగాల పేరిట లక్షలాది రూపాయలను నిరుద్యోగ అభ్యర్థుల నుంచి దండుకుని వారిని నట్టేట ముంచిన విషయం తెల్సిందే. ఈ కారణంతో పాటు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి ఎమ్మెల్యే అనుచరులు అనేక అరాచకాలకు పాల్పడటంతో నియోజకవర్గ ప్రజలు నాటి పాలకులకు తగిన గుణపాఠం చెప్పారు. అయితే నాటి గాయాల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించి పేదల బతుకుల్లో వెలుగులు నింపి వారి బతుకులకు భరోసా ఇస్తారని ఆశపడిన ప్రజలకు కూల్చివేతలు నిద్రలేకుండా చేయడం గమనార్హం. పైగా నాడు ఆర్ఎఫ్‌సీఎల్‌లో కొలువుల దందాతో నిరుద్యోగుల రక్తాన్ని తాగిన నాటి పాలకుల చరిత్ర మరవక ముందే ఎన్టీపీసీ బూడిద దందాతో కోట్లాది రూపాయలను దండుకుని చరిత్ర సృష్టించి కాంగ్రెస్ పార్టీకి కావాల్సినంత దోపిడీ మరక అంటించిన వైనం కూడా రామగుండం నియోజకవర్గంలో చోటుచేసుకుంది. ఈ బూడిద దందాపై ప్రశ్నించినవారిని అక్రమ కేసులతో ఇబ్బందులపాలు చేయడం కూడా చూశాం. అయితే బూడిద దందాతోపాటు ఇటీవల మున్సిపల్ అభివృద్ధి పనుల్లో సిండికేట్ అయి కోట్లాది రూపాయలు కాజేశారనే ఆరోపణలు కూడా అధికార పార్టీ నేతలపై ఉన్నాయి. ఓ పక్క అభివృద్ధి,సుందరీకరణ అంటూ కూల్చివేతలతో సామాన్యుల బతుకులను ఆగం చేస్తుండగా.. మరోవైపు బూడిద దందాలు,మున్సిపల్ పనుల సిండికేట్ వ్యవహారాలతో అధికార పార్టీ ప్రభ ప్రజల్లో మసకబారిందనే అభిప్రాయం నియోజకవర్గంలో సర్వత్రా వ్యక్తమవుతోంది. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గడిచిన ఎన్నికల్లో బాగా శ్రమించిన వర్గాల్లోనే ఇప్పుడు అధికార పార్టీపై పెదవి విరుపులు ఉంటుండటం ఆ పార్టీకి ప్రమాద ఘంటికలు మోగించేదే. పైగా నియోజకవర్గంలో కుటుంబ పాలన హద్దులు మీరడం కూడా చర్చనీయాంశంగా మారింది. వచ్చే స్థానిక ఎన్నికల్లో ఓ ముఖ్యనేత జెడ్పీ ఛైర్మెన్ పీఠం మీద కన్నేసి ఆ పదవిని కూడా తన్నుకు




పోవాలని కోరుకుంటుండటంపై స్వంత పార్టీ నేతల్లోనే విమర్శలకు తావిస్తోంది. ఎన్నో యేండ్లుగా పార్టీ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న తమ లాంటి వారికి ద్వితీయ శ్రేణి పదవులనైనా వదిలితే బాగుంటుందని అలా కాకుండా ఆ పదవులు కూడా సతీమణులకు కట్టబెడితే ఎలా? అనే గుసగుసలు స్వంత పార్టీ నేతల్లో బలంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో అభివృద్ధి పేరిట చేపడుతున్న కూల్చివేతలు అధికార పార్టీకి స్థానిక ఎన్నికల్లో ఎదురు దెబ్బలు తగిలే అవకాశం ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే ఎమ్మెల్యే ఎన్నికల్లో భారీ మెజార్టీ అందుకున్న తర్వాత జరిగిన ఎంపీ ఎన్నికల్లో రామగుండంలో ఎంపీ అభ్యర్థికి మెజార్టీ భారీ స్థాయిలో తగ్గింది. అలాగే గడిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి తగినంత ఓట్లు పడలేదు. ఇప్పుడు స్థానిక పోరులో ఇదే ఫలితాలు పునరావృతం అయ్యే అవకాశముంది. ఎందుకంటే అభివృద్ధిపేరిట చేపడుతున్న కూల్చివేతలో లేక బూడిద దందాలు,అభివృద్ధి పనుల్లో అనుచరుల మితిమీరిన ఆగడాలతోనే మొత్తం మీద రామగుండంలో హస్తానికి తిరోగమన పరిస్థితులే ఉన్నాయి. మరి ఈ పరిస్థితులను పార్టీ హైకమాండ్ చక్కదిద్దుతుందో లేదో? చూడాలి. గడిచిన బీఆర్ఎస్ పాలనా కాలంలో కూడా స్థానిక ప్రజాప్రతినిధులు ఎన్ని అరాచకాలు చేసినా అధిష్టానం పట్టించుకోకపోవడంతో యావత్ సింగరేణి ప్రాంతంలోనే కారు గల్లంతైంది. ఇప్పుడు కూడా అదే పరిస్థితిలో పార్టీ అధిష్టానం ఉంటే అవే ఫలితాలు పునరావృతం అవుతాయనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు.

......................

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110**

## జేఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో

# ఉచిత వైద్య శిబిరం

వాస్తవం:రామగిరి

కరీంనగర్ ఫార్చున్ మెడికేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం మంథని జేఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ఉద్యోగులు, విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది.వైద్య శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.ప్రిన్సిపాల్ లతో పాటు వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్ స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు.వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఉచితంగా బిపి,షుగర్, ఇసిజి,2డి ఇకో వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు వైద్య సలహాలు, సూచనలు ఇచ్చారు. క్యాంపులో 192 మంది ఉద్యోగు లు,విద్యార్థులు వైద్య పరీక్షలు చేయించుకున్నట్టు నిర్వహ కులు తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్స్ పాల్ ఎం.



ఉదయ్కుమార్,ఆసుపత్రి సిఇవో రాళ్లబండి శంకర్ ప్రసా ద్ రెడ్డి,డాక్టర్లు పుల్లారావ్,ఆకృతి,ఆయేషా, దీప్తిరెడ్డి, మేనేజర్ గణేష్,ఆసుపత్రి వైద్య సిబ్బంది, కళాశాల పరి పాలనాధికారి సుమన్ రెడ్డి,డిస్పెన్సరీ ఇంచార్జి బి.రమేష్ ఉద్యోగులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల బరిలో సిపిఐ ఉంటుంది

**సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

వాస్తవం:మంచిర్యాల

మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాండూర్ మండల అత్యవసర మండల కౌన్సిల్ సమా వేశము నిర్వహించారు.ఈ సమావేశం కొండు బానేష్, సిపిఐ తాండూర్,మండల కార్యదర్శి అధ్యక్షత జరిగినది. రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ తాండూర్ మండల స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోటీ చేస్తుందని. గతంలో అచ్చులాపూర్ నుంచి 1995లో 2021 లో రెండుసార్లు ఎంపీటీసీగా గెలుపొందడం జరిగినది. రేచిని నుంచి 1988లో సర్పంచ్ గా గెలవడం జరిగినది. కిష్టంపేట నుంచి 1995లో సర్పంచ్ గా గెలవడం జరిగినది. చౌటపల్లి నుంచి 1981లో 1988లో రెండుసార్లు సర్పంచ్ గా ఒకసారి ఎంపీటీసీగా గెలవడం జరిగినది. ద్వారకాపూర్ నుంచి 1988లో సర్పంచ్ గా 2001లో ఎంపీటీసీగా గెలవడం జరిగినది. కొత్తపల్లి నుంచి 2001లో సర్పం చ్‌గా గెలిచామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాం దూర్ మండలం నుంచి ఎంపీటీసీగా సర్పంచ్ గా వార్డు సభ్యులుగా ఎన్నికల బరిలో నిలిచేందుకు సమావేశంలో తీర్మానం చేశామని ఈ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ అభ్యర్థుల




కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయ న అన్నారు. ఈ కార్యక్రమంలో సాలి గామ సంతోష్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొంతల లక్ష్మీనారాయణ సిపిఐ బెల్లంపల్లి మండల కార్యదర్శి నరాల ప్రహ్లాద్ సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి మలిశెట్టి సత్యనారాయణ సిపిఐ తాండూర్ మండలం సహాయ కార్యదర్శి. పట్టి శంకర్ సిపిఐ తాండూర్ మండల కోశా ధికారి కామెరా దుర్గయ్య సిపిఐ కిష్టంపేట గ్రామ కార్య దర్శి. కొండు సాయికుమార్ సిపిఐ చంద్రపల్లి గ్రామ కార్యదర్శి. కుర్సింగ తిరుపతి సిపిఐ మాదారం 3 ఇంక్లై న్ గ్రామ కార్యదర్శి. మిట్ట శ్రీనివాస్ సిపిఐ ద్వారక పూ ర్ గ్రామ కార్యదర్శి. కోట మొండయ్య సిపిఐ చౌటపల్లి గ్రామ కార్యదర్శి. మీసాల సన్యాసి సిపిఐ కిష్టంపేట గ్రామ సహాయ కార్యదర్శి. ముత్తే శంకర్. గాజుల దేవయ్య. భీమేష్. కోయ సురేష్. ఎడ్ల రాజేష్. రవి. నసీర్. గొర్ల భీమన్న. రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ,ఎంపీటీసీ

# నామినేషన్ల స్వీకరణ



వాస్తవం:రామగిరి

రామగిరి మండలంలో గురువారం నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణకు నాలుగు క్లస్టర్లు ఏర్పాటు చేసినట్లు బుధవారం మండల ప్రత్యేక అధికారి ఆర్ శ్రీనాథ్, ఎంపీడీవో శైలజరాణి తెలిపారు. మండలంలోని సుందిళ్ల, పన్నూరు, బేగంపేట, లద్నా పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నామినేషన్లు స్వీకరణకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉదయం 10.30 గం.ల నుంచి సాయంత్రం 5 గం.ల వరకు ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు.జడ్పీటీసీ స్థానాలకు మండల పరిషత్ కా ర్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పన్నూరు నామినేషన్ కేంద్రం వద్ద పన్నూరు ఎంపీటీసీ -1,2,3,రత్నాపూర్, కల్వచర్ల స్థానాలకు నామినేషన్లు వేయవచ్చని తెలిపారు.లద్నాపూర్ నామినేషన్ కేంద్రం లో లద్నాపూర్ ఎంపీటీసీ,బుధవరంపేట స్థానాలకు సంబంధించి నామినేషన్లు స్వీకరణ జరుగుతుంద న్నారు.బేగంపేట నామినేషన్ కేంద్రంలో బేగంపేట ఎంపీటీసీతోపాటు నాగెపల్లి ఎంపీటీసీ స్థానాలకు, సుందిళ్ల నామినేషన్ కేంద్రంలో సుందిళ్ల ఎంపీటీసీ, జల్లారం ఎంపీటీసీ నామినేషన్లు స్వీకరించబడునని తెలిపారు.





